క్లుప్తంగా

చిన్నారులతో భిక్షాటన చేయించొద్దు

దిలావర్‌పూర్: చిన్నారులతో భిక్షాటన చేయించడం నేరమని బాలల పరిరక్షణ సమితి అధికారులు సగ్గం రాజు, వోస శ్రీనివాస్ అన్నారు. మండలంలోని సిర్గాపూర్ గ్రామ సమీపంలో సంచార జీవనం గడుపుతున్న పలు కుటుంబాలు వారి పిల్లల చేత భిక్షాటన చేయిస్తున్న విషయం అధికారుల దృష్టికి వెళ్లింది. ఈనేపథ్యంలో బుధవారం బాలల పరిరక్షణ సమితి అధికారులు అక్కడకు వెళ్లి చిన్నారుల తల్లిదండ్రుల కౌన్సిలింగ్ చేశారు. భిక్షాటన మాన్పించాలని.. చిన్నారులకు స్థానిక అంగన్‌వాడీ కేంద్రాల ద్వారా పౌష్టికాహారం అందేలా ఏర్పాట్లు చేస్తామని సీడీపీవో నాగమణి చెప్పినట్లు వారు వెల్లడించారు.

రంజాన్ వేళ.. సర్పంచ్ దాతృత్వం



సరుకులు అందిస్తున్న సర్పంచ్ భూమేశ్వర్

మామడ: రంజాన్ పండుగ నేపథ్యంలో బుధవారం మండలంలోని పొన్కల్‌లో సర్పంచ్ పసుపుల భూమేశ్వర్ గ్రామంలోని 60 ముస్లిం కుటుంబాలకు రూ.30వేల విలువైన నిత్యావసర సరుకులు అందించారు. ఈ సందర్భంగా ముస్లింలకు రంజాన్ పండుగ శుభాకాంక్షలు తెలిపారు. కోఆప్షన్ మాజీ సభ్యుడు ఆజాం, రవి, గంగారెడ్డి, ఉమేశ్ ఉన్నారు.

అగ్నిప్రమాదాల నివారణపై అవగాహన

ఖానాపూర్: పట్టణంతో పాటు మండలంలోని పలు గ్రామాల్లో అగ్నిమాపక సిబ్బంది బుధవారం అగ్నిప్రమాదాల నివారణపై అవగాహన కార్యక్రమాలు నిర్వహించారు. మస్కాపూర్‌లో మినీ థియేటర్‌తోపాటు పట్టణంలోని ఫంక్షన్‌హాళ్లు, వ్యాపార, వాణిజ్య సముదాయాల్లో అవగాహన కల్పించారు. కార్యక్రమంలో అధికారులు, సిబ్బంది వెంకటేశ్వర్లు, మోబిన్, మధుకర్, హరికృష్ణ, శంకర్, సత్తన్న, వెంకటేశ్, దిలీప్, చిన్నయ్య, తదితరులు ఉన్నారు.

రుణాలు సద్వినియోగం చేసుకోవాలి

కడెం: స్వయంసహాయక సంఘాల ద్వారా అందించే రుణాలను సభ్యులు సద్వినియోగం చేసుకోవాలనిఏపీడీ గోవిందరావు అన్నారు. మండలంలోని పెద్దూర్ గ్రామానికి చెందిన హరి మౌనికకు పీఎంఎఫ్ఎంఈ పథకం కింద ఇటీవల రూ.మూడు లక్షల రుణం అందించగా ఫ్లోర్ మిల్లు ఏర్పాటు చేసుకున్నారు. బుధవారం ఏపీడీ గోవిందరావు ఫ్లోర్‌మిల్లును పరిశీలించారు. కార్యక్రమంలో డీపీఎం విజయలక్ష్మి, ఏపీఏంలు ఆర్జాబాయి, బోస్, రాజారాం, సీసీ స్వామి తదితరులు ఉన్నారు.

మేరు కులస్తులను ఆదుకోవాలి



మాట్లాడుతున్న సత్యనారాయణ

లక్ష్మణచాంద: మేరు కులస్తులను రాష్ట్ర ప్రభుత్వం ఆదుకోవాలని ఆ సంఘం జిల్లా అధ్యక్షుడు పూసపత్రి సత్యనారాయణ కోరారు. బుధవారం మండలంలోని కనకాపూర్‌లో సంఘం సభ్యులతో ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడారు. కుల వృత్తులనే నమ్ముకొని జీవిస్తున్న తమకు ప్రభుత్వం అన్యాయం చేస్తోందన్నారు. మేరు సంఘం సభ్యులు గోవర్ధన్, నరేందర్, శశికాంత్, రమేశ్, నాగరాజు, నర్సయ్య పాల్గొన్నారు.

'పోడు రైతులను మభ్యపెడుతున్న ప్రభుత్వం'

పెంబి: పోడు రైతులకు హక్కుపత్రాలు ఇస్తామంటూ తెలంగాణ ప్రభుత్వం మభ్యపెడుతోందని లంబాడి హక్కుల పోరాట సమితి జిల్లా అధ్యక్షుడు బాణావత్ గోవింద్ అన్నారు. బుధవారం విలేకరులతో ఆయన మాట్లాడుతూ కాలయాపన చేయకుండా అర్హులకు హక్కుపత్రాలు ఇవ్వాలని డిమాండ్ చేశారు. టీఏవైఎస్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి మల్లపల్లి స్వామి, కాంగ్రెస్ మండల అధ్యక్షుడు స్వప్నీల్ రెడ్డి, శ్రీనివాస్, రమేశ్ పాల్గొన్నారు.

బాలలసంరక్షణ అందరి బాధ్యత

లక్ష్మణచాంద: బాలల సంరక్షణ మన అందరి బాధ్యత అని జిల్లా బాలల హక్కుల పరిరక్షణ కమిటీ చైర్మన్ దేవి మురళి పేర్కొన్నారు. బుధవారం ఎంపీడీవో కార్యాలయంలో వరల్డ్ విజన్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడారు. బాల్యవివాహాలు జరిగినా.. బాలల హక్కులకు భంగం కల్గినా 1098కు ఫోన్ చేయాలన్నారు. కలెక్టర్ ఆదేశాల మేరకు ప్రతి గ్రామంలో పంచాయతీ కార్యదర్శి బాల్య వివాహాల నిరోధక అధికారిగా వ్యవహరిస్తారని పేర్కొన్నారు. ఎంపీడీవో మోహన్, ఎంపీవో నసీరుద్దీన్, డీసీపీవో దేవి మురళి, ఐసీడీఎస్ సూపర్‌వైజర్ భాగ్యవతి, ఏపీఎం వాణిశ్రీ, వరల్డ్ విజన్ జిల్లా కోఆర్డినేటర్ బ్రహ్మన్న, కార్యదర్శులు పాల్గొన్నారు.

రోడ్డుకు మరమ్మతులెప్పుడో?

- రెండేళ్లకే పగుళ్లు తేలిన జామ్–బీరవెల్లి రోడ్డు
- వరదలతో కోతకు గురైన వైనం
- రాకపోకలకు ప్రయాణికుల ఇబ్బంది



కోతకు గురైన రహదారి



వరదలతో కోతకు గురై ఆనవాళ్లు కోల్పోయిన బీటీరోడ్డు

సారంగాపూర్: మండలంలోని జామ్ నుంచి బీరవెల్లి గ్రామాల మధ్య రెండేళ్ల కిందట ఏడు కిలోమీటర్ల మేర నిర్మించిన బీటీరోడ్డు అధ్వానంగా మారింది. వరదలకు రోడ్డు మధ్యలో పగుళ్లు ఏర్పడటంతో ఈ మార్గంలో రాకపోకలు సాగించే వాహనదారులు కిందపడి గాయాలపాలవుతున్నారు.

రూ.3.90కోట్లతో పనులు..

2020 సెప్టెంబర్ నాలుగో తేదీన జామ్ నుంచి బీరవెల్లి గ్రామాల మధ్య పంచాయతీరాజ్ నిధులు రూ.3 కోట్ల 90లక్షల 48వేలతో బీటీ రోడ్డు పనులకు శ్రీకారం చుట్టారు. రోడ్డు నిర్మాణ పనులు పూర్తయిన ఏడాదిలోనే గొడిసెర రహదారి దాటగానే రోడ్డు మధ్యలో పగుళ్లు తేలింది. పెద్ద పెద్ద గుంతలు ఏర్పడటంతో ద్విచక్ర వాహనాల టైర్లు అందులో ఇరుక్కుని చోదకులు ప్రమాదాల బారిన పడుతున్నారు.

ఆనవాళ్లు లేని 600 మీటర్ల రోడ్డు..

గతేడాది భారీ వర్షాలతో స్వర్ణ ప్రాజెక్టు పూర్తిగా నిండుకోవడంతో అధికారులు నాలుగు గేట్లు ఎత్తి నీటిని దిగువకు విడుదల చేసిన క్రమంలో దాదాపు 600 మీటర్ల రోడ్డు ఆనవాళ్లు లేకుండా కోతకు గురైంది. ఈ మార్గంలో అసలు రోడ్డు వేశారా లేదా అన్న విధంగా గుంతలుగా మారిపోయింది. దీంతో వాగు సమీపంలో పొలాలున్న రైతులు తమ పంటల వద్దకు వెళ్లడానికి అనేక ఇబ్బందులు పడే దుస్థితి నెలకొంది. ఇక బీరవెల్లి మీదుగా జామ్ గ్రామానికి వెళ్లే ప్రజలు సైతం రాకపోకలకు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు.

కేజీవీల్స్‌తో మరికొంత నష్టం..

ఇదే రహదారిపై పలుచోట్ల ట్రాక్టర్ దమ్ముకచక్రాల కారణంగా చాలా వరకు రోడ్డు దెబ్బతింది. కేజీవీల్స్ ట్రాక్టర్లకు పట్టీలు వేయించి రోడ్లపై తిప్పాలన్న నిబంధనలను ట్రాక్టర్ల యజమానులు పాటించకపోవడంతో ఈ రహదారి చాలా చోట్ల దెబ్బతింది. పలుమార్లు పోలీసు అధికారులు తనిఖీలు నిర్వహించి కేసులు నమోదు చేసి జరిమానాలు విధించినా మార్పు లేదు. రోడ్డు చాలావరకు పాడైపోయింది.

అధికారులు స్పందించాలి..

ఇకనైనా అధికారులు స్పందించి కొట్టుకుపోయిన రోడ్డు స్థానంలో మళ్లీ రోడ్డు నిర్మించాలని ఆయా గ్రామాల ప్రజలు కోరుతున్నారు. గుంతలుగా ఏర్పడిన చోట రోడ్డుకు మరమ్మతులు చేయిస్తే తమ ఇబ్బందులు తొలగిపోతాయని రైతులు, వాహన చోదకులు వేడుకుంటున్నారు.

కోతకు గురైన రోడ్డు స్థానంలో సీసీ రోడ్డు

వరదల కారణంగా రోడ్డు కుంగిపోవడంతో పగుళ్లు ఏర్పడ్డాయి. మరోవైపు స్వర్ణ నది ఉధృతంగా ప్రవహించడంతో సుమారు 600 మీటర్ల మేర రోడ్డు కోతకు గురైంది. కోతకు గురైన బీటీ రోడ్డు స్థానంలో సీసీరోడ్డు నిర్మించేందుకు ప్రతిపాదనలు పంపించాం. కేజీవీళ్ల ద్వారా దెబ్బతిన్న రోడ్డుకు త్వరలో మరమ్మతులు చేయిస్తాం. కాంట్రాక్టర్‌కు ఐదేళ్లపాటు రోడ్డు నిర్వహణ బాధ్యతలు ఉండటంతో మరమ్మతులు చేపట్టేందుకు సిద్ధంగా ఉన్నారు. త్వరలోనే రోడ్డు పనులు చేయిస్తాం. – శరత్, పంచాయతీరాజ్ ఏఈ



రోడ్డు మధ్యలో ఏర్పడ్డ పగుళ్లు

నేడు ఇసుక వేలం

లోకేశ్వరం: తనిఖీల్లో పట్టుబడిన ఇసుక కుప్పలకు మండలంలోని బిలోలి గ్రామపంచాయతీ ఆవరణలో గురువారం ఉదయం 11 గంటలకు వేలం పాట నిర్వహిస్తామని తహసీల్దార్ సరిత ఒక ప్రకటనలో తెలిపారు. గ్రామంలో 30 ఇసుక ట్రిప్పుల నిల్వ ఉందని ఆసక్తి గల వారు మైనింగ్ శాఖకు రూ.560 చెల్లించి వేలంలో పాల్గొనాలని కోరారు.

నేడు మార్కెట్ బీట్ బంద్

భైంసాటౌన్: భైంసా వ్యవసాయ మార్కెట్ కమిటీ యార్డులో గురువారం భూసార బీట్(క్రయ, విక్రయాలు) బంద్ ఉంటుందని ఏఎంసీ ఉన్నతశ్రేణి కార్యదర్శి అడెల్లు బుధవారం ఒక ప్రకటనలో తెలిపారు. అమావాస్య నేపథ్యంలో మార్కెట్ కమిటీకి సెలవు ఉంటుందని.. రైతులు గమనించి సహకరించాలని కోరారు.

1 నుంచి వేసవి శిక్షణ శిబిరం

భైంసా: బాసర ప్రభుత్వ పాఠశాలలో మే 1 నుంచి 31వ తేదీ వరకు వేసవి శిక్షణ శిబిరం నిర్వహించనున్నట్లు హెచ్ఎం సురేశ్‌జోషి తెలిపారు. ఉదయం ఏడు నుంచి తొమ్మిది గంటల వరకు ఆటలు, తొమ్మిది నుంచి 10 గంటల వరకు కమ్యూనికేషన్ స్కిల్స్‌పై శిక్షణ ఉంటుందన్నారు. బాసరలోని 15 ఏళ్లలోపువారు సద్వినియోగం చేసుకోవాలన్నారు.

56వసారి రక్తదానం

నిర్మల్‌చైన్‌గేట్: నిర్మల్ ప్రభుత్వ ఆసుపత్రిలో రక్తహీనతతో బాధపడుతున్న గర్భిణికి ఏ నెగిటివ్ రక్తం అత్యవసరమైంది. కాగా ఆస్పత్రి ఆర్ఎంఓ డా.వేణుగోపాలకృష్ణ రక్తదానం చేశారు. రక్తదానంతో ఇబ్బంది ఉండదని.. ఇప్పటివరకు తాను 56వసారి రక్తదానం చేశానని పేర్కొన్నారు.

అర్హులందరికీ సంక్షేమ పథకాలు

- ఎమ్మెల్యే రేఖానాయక్

దస్తురాబాద్: అధికార పక్షం, ప్రతిపక్షం అనే తేడా లేకుండా అర్హులందరికీ సంక్షేమ పథకాలు అందిస్తున్నామని ఖానాపూర్ ఎమ్మెల్యే రేఖానాయక్ అన్నారు. బుధవారం మండల కేంద్రంలోని రైతువేదికలో ఆయా గ్రామాలకు చెందిన 23 మంది లబ్ధిదారులకు కల్యాణలక్ష్మి, ఆరుగురికి సీఎం సహాయనిధి చెక్కులు అందజేశారు. ఈసందర్భంగా ముస్లింలకు రంజాన్ కానుకలు అందించారు. అనంతరం మండల కేంద్రంలోని దొమ్మరి సంఘం భవన నిర్మాణానికి భూమిపూజ చేశారు. ఎంపీపీ సింగరి కిషన్, సర్పంచ్ రాజమణి, వైస్ ఎంపీపీ రాజునాయక్, తహసీల్దార్ లక్ష్మి, మండల కోఆప్షన్ సభ్యుడు ముస్తాఫ, బీఆర్ఎస్ మండల అధ్యక్ష, కార్యదర్శులు ఐలయ్యయాదవ్, రాజనర్సయ్య, తదితరులు పాల్గొన్నారు.

ప్రభుత్వం దృష్టికి వీవోఏల సమస్యలు..

వీవోఏల సమస్యలను ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్తానని ఎమ్మెల్యే హామీ ఇచ్చారు. బుధవారం పలు కార్యక్రమాల్లో పాల్గొనేందుకు మండల కేంద్రానికి వచ్చిన ఎమ్మెల్యే వీవోఏల సమ్మె శిబిరం సందర్శించారు. ఈ సందర్భంగా వీఓఏలు ఎమ్మెల్యేకు సమస్యలతో కూడిన వినతిపత్రం అందజేశారు.



చలివేంద్రం ప్రారంభిస్తున్న ఎమ్మెల్యే రేఖానాయక్

ఖానాపూర్‌లో చలివేంద్రం ప్రారంభం

ఖానాపూర్: పట్టణంలోని పాతబస్టాండ్ సమీపంలో మున్సిపల్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన చలివేంద్రాన్ని ఎమ్మెల్యే రేఖానాయక్ ప్రారంభించారు. మున్సిపల్ చైర్మన్ రాజేందర్, వైస్ చైర్మన్ కలీల్, సంతోష్, సుమన్, సురేశ్, కిశోర్, రాజేందర్, శంకర్, గంగాధర్, ప్రదీప్, కమిషనర్ రత్నాకర్‌రావు ఉన్నారు.

ప్లీనరీ సమావేశానికి తరలిరావాలి

కడెం: ఈనెల 25న ఖానాపూర్‌లో నిర్వహించే నియోజకవర్గ స్థాయి ప్లీనరీ సమావేశానికి బీఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు తరలిరావాలని ఎమ్మెల్యే రేఖానాయక్ పిలుపునిచ్చారు. బుధవారం మండల కేంద్రంలోని హరిత రిసార్ట్స్‌లో ఏర్పాటు చేసిన సమావేశంలో మాట్లాడారు. రాష్ట్ర ప్రభుత్వ సంక్షేమ పథకాలను ప్రచారం చేస్తూ.. మళ్లీ అధికారంలోకి వచ్చేందుకు బీఆర్ఎస్ కార్యకర్తలు కృషి చేయాలని కోరారు. కార్యక్రమంలో బీఆర్ఎస్ మండలాధ్యక్షుడు చంద్రశేఖర్, వైస్ఎంపీపీ శ్యాంసుందర్, జెడ్పీ కోఆప్షన్ సభ్యుడు రఫిక్ అహ్మద్, రైతుబంధు సమితి మండల కన్వీనర్ జీవన్‌రెడ్డి, ఆత్మ చైర్మన్ సతీశ్, సర్పంచ్‌ల ఫోరం మండలాధ్యక్షుడు వేణుగోపాల్, సర్పంచ్‌లు, నాయకులు పాల్గొన్నారు.

ఇఫ్తార్‌విందులో ఎమ్మెల్యే

కడెం: మండల కేంద్రంలోని జామ మసీదులో బుధవారం ప్రభుత్వం తరపున ఏర్పాటు చేసిన ఇఫ్తార్ విందులో ఎమ్మెల్యే రేఖానాయక్ పాల్గొన్నారు. బీఆర్ఎస్ నాయకులు, సర్పంచ్‌లు, తదితరులు ఉన్నారు.

మైనార్టీల సంక్షేమానికి కృషి

- ఎమ్మెల్యే విఠల్‌రెడ్డి

ముధోల్: మైనార్టీల సంక్షేమానికి బీఆర్ఎస్ ప్రభుత్వం కృషి చేస్తోందని ఎమ్మెల్యే జి.విఠల్‌రెడ్డి అన్నారు. బుధవారం మండల కేంద్రంలోని జీఎం గార్డెన్‌లో ప్రభుత్వం సమకూర్చిన రంజాన్ కానుకలను ముస్లింలకు పంపిణీ చేశారు. ఆయన మాట్లాడుతూ మైనార్టీల కోసం గురుకులాలు స్థాపించి నాణ్యమైన విద్య అందిస్తుందన్నారు. కార్యక్రమంలో ఎంపీపీ అయేషా అఫ్రోజ్‌ఖాన్, జెడ్పీటీసీ సురేందర్‌రెడ్డి, ఎంపీటీసీ శ్రీనివాస్‌గౌడ్, సర్పంచ్ రాజేందర్, ఎంపీటీసీ భూమేశ్, పోతన్నయాదవ్, ప్రజాప్రతినిధులు తదితరులు ఉన్నారు.

కుంటాల: మండలంలోని ఆయా గ్రామాలకు చెందిన లబ్ధిదారులకు బుధవారం ఎమ్మెల్యే విఠల్‌రెడ్డి తన నివాసంలో సీఎంఆర్ఎఫ్ చెక్కులు అందజేశారు. సర్పంచ్‌లు ప్రదీప్‌కుమార్, కిషన్, సోషల్ మీడియా అధ్యక్షుడు దశరథ్, హైమద్‌పాష, వెంకటేశ్, ఖదీర్, రమేశ్, శ్రీనివాస్, అనిల్ పాల్గొన్నారు.



కానుకలు అందిస్తున్న ఎమ్మెల్యే విఠల్‌రెడ్డి

ఉపాధి పనులు పకడ్బందీగా చేపట్టండి

- డీఆర్డీవో విజయలక్ష్మి

ముధోల్: ఉపాధి హామీ పనులను పకడ్బందీగా చేపట్టాలని డీఆర్డీవో విజయలక్ష్మి అన్నారు. బుధవారం ముధోల్ మండల పరిషత్ కార్యాలయ సమావేశ మందిరంలో పంచాయతీ కార్యదర్శులు, ఉపాధిహామీ సిబ్బందితో ఏర్పాటు చేసిన సమావేశంలో ఆమె మాట్లాడారు. ఎండలు పెరిగిపోవడంతో ఉదయం ఆరు నుంచి పది గంటల వరకు పనులు చేయించాలన్నారు. ఎంపీడీవో సురేశ్‌బాబు, ఏపీవో శిరీష, ఏపీఎం గురుచరణ్ పాల్గొన్నారు.

పూడికతీత పనులు పరిశీలన

నర్సాపూర్(జి): మండలంలోని కుస్లీలో చేపట్టిన పూడికతీత పనులను డీఆర్డీవో విజయలక్ష్మి పరిశీలించారు. మైసమ్మచెరువులోని సారవంతమైన మట్టిని రైతులు పొలాల్లో వేసుకుని దిగుబడి సాధించాలన్నారు. బీఆర్ఎస్ నాయకులు భూమేష్, టీఏలు సతీష్, రవీందర్, ఎఫ్ఏ సంతోష్ ఉన్నారు.



మాట్లాడుతున్న డీఆర్డీవో విజయలక్ష్మి

భైంసారూరల్: మండలంలోని ఎగ్గాంలో బుధవారం ఉపాధిహామీ పనులను వైస్ఎంపీపీ గంగాధర్ ప్రారంభించారు. పని ప్రదేశాల్లో తాగునీటి సౌకర్యం కల్పించాలని సిబ్బందికి సూచించారు.

'ఆరోగ్య సమాజమే ఆరోగ్య భారతి లక్ష్యం'

భైంసాటౌన్: సమాజంలో ప్రజల ఆరోగ్య వృద్ధికి కృషి చేయడమే ఆరోగ్య భారతి లక్ష్యమని ఆరోగ్య భారతి విభాగ్ సంయోజకులు డాక్టర్ ముష్కం రామకృష్ణగౌడ్ అన్నారు. బుధవారం భైంసాలోని డాక్టర్స్ అసోసియేషన్ భవన్‌లో ఆర్ఎస్ఎస్ నిర్మల్ జిల్లా సహ కార్యవాహ అరుణ్‌రాజ్ ఆధ్వర్యంలో ఆరోగ్యభారతి నగర కమిటీని ఎన్నుకున్నారు. నగర సంయోజక్‌గా ఆలుర్వాడ్ రవీందర్‌రెడ్డి, సహ సంయోజక్‌గా మారుతి, సభ్యులుగా చిటేల్కర్ లక్ష్మణ్, నర్సింలు, మహేందర్, ఆడే జగదీశ్, డాక్టర్ జాదవ్ కమలేశ్‌ను ఎన్నుకున్నారు. కార్యక్రమంలో విభాగ్ కుటుంబ ప్రబోధన్ ప్రముఖ్ సరికొండ దామోదర్, గ్రామవికాస్ ప్రముఖ్ నాగమణి లింగన్న, ఆరోగ్య భారతి జిల్లా సభ్యులు చౌల ఉదయ్‌కుమార్, మచర్ల సాయినాథ్ పాల్గొన్నారు.

త్వరలో రెండో విడత గొర్రెల పంపిణీ

మామడ: తెలంగాణ ప్రభుత్వం త్వరలో రెండో విడత గొర్రెలు పంపిణీ చేస్తుందని జిల్లా పశువైద్యాధికారి శంకర్ అన్నారు. బుధవారం మండలంలోని పరిమండల్‌లో లబ్ధిదారులకు నిర్వహించిన సమావేశంలో మాట్లాడారు. లబ్ధిదారులు యూనిట్‌కు తమ వాటా రూ.43750 చెల్లించాలన్నారు. ఈ సందర్భంగా లబ్ధిదారులు అందించాల్సిన ధ్రువీకరణ పత్రాలపై అవగాహన కల్పించారు. ఎంపీడీవో రమేశ్, గ్రామస్తులు పాల్గొన్నారు.

కుంటాల: రెండో విడత గొర్రెల పంపిణీలో అర్హులకు యూనిట్లు అందేలా చర్యలు చేపడతామని ఎంపీడీవో దేవేందర్‌రెడ్డి పేర్కొన్నారు. బుధవారం మండలంలోని అందకూర్ గ్రామపంచాయతీ పరిధిలోని లబ్ధిదారులతో నిర్వహించిన సమావేశంలో మాట్లాడారు. కార్యక్రమంలో పశువైద్యాధికారి ప్రకాశ్, సర్పంచ్ కిషన్, ఎంపీటీసీ మధుకర్, పోతన్న, శంకర్, రమేశ్, ముత్యం తదితరులు పాల్గొన్నారు.

సోన్: రెండో విడత గొర్రెల పంపిణీపై మండలంలోని కూచన్‌పెల్లిలో బుధవారం లబ్ధిదారులతో సమావేశం నిర్వహించారు. కార్యక్రమంలో సర్పంచ్ రాజు, ఎంపీటీసీ రాజేశ్వర్ తదితరులు పాల్గొన్నారు.



మామడలో మాట్లాడుతున్న అధికారి

భైంసారూరల్: మండలంలోని వానల్‌పాడ్ రైతువేదిక, భైంసా మండల పరిషత్ కార్యాలయంలో రెండో విడత గొర్రెల పంపిణీపై పశువైద్యాధికారి విఠల్ అవగాహన కల్పించారు. ఎంపీపీ కల్పన, వైస్ఎంపీపీ గంగాధర్, వానల్‌పాడ్ సర్పంచ్ రాజన్న, వాలేగాం ఎంపీటీసీ మాణిక్‌రావు, గజానంద్, ఎంపీడీఓ గోపాలకృష్ణారెడ్డి తదితరులు ఉన్నారు.

'హనుమాన్ మహాయాగం విజయవంతం చేయండి'

భైంసాటౌన్: మండలంలోని సరస్వతీనగర్, పాలజ్ గణేశ్ మందిర్‌లో ఈ నెల 21, 22 తేదీల్లో నిర్వహించనున్న హనుమాన్ మహాయాగానికి భక్తులు అధిక సంఖ్యలో హాజరుకావాలని హనుమాన్ దీక్ష సేవాసమితి ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లా ప్రచార కార్యదర్శి కోర్వ చిన్నన్న కోరారు. బుధవారం పట్టణంలోని సాయిబాబా మందిర్‌లో మాట్లాడుతూ మహాయాగానికి హనుమాన్ దీక్ష పీఠాధిపతి దుర్గాప్రసాద్ స్వామి ముఖ్య అతిథిగా హాజరవుతారని పేర్కొన్నారు. 22న భైంసాలో బైక్ ర్యాలీ నిర్వహించనున్నట్లు తెలిపారు. గురుస్వాములు శ్రీనివాస్, మహేష్, రాజు, కార్తీక్, రాజారెడ్డి, భోజన్న పాల్గొన్నారు.

నిరవధిక సమ్మెలో వీవోఏలు

భైంసా: తమ సమస్యలు పరిష్కరించాలని మండలంలోని వీవోఏలు బుధవారం బాసర మండల ఐకేపీ కార్యాలయం ముందు సమ్మె చేపట్టారు. వారు మాట్లాడుతూ నెలకు రూ.26వేల వేతనం, సెర్ప్ ఉద్యోగులుగా గుర్తింపు, ఉద్యోగ భద్రత వంటి డిమాండ్లు పరిష్కరించాలని కోరారు. అర్హులైనవారికి సీసీలుగా పదోన్నతి, ప్రమాదబీమా కల్పించాలన్నారు. సమ్మెకు వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా ఉపాధ్యక్షుడు మురళి మోహన్ మద్దతు తెలిపారు.

సారంగాపూర్: మండల కేంద్రంలోని ఐకేపీ కార్యాలయం ఎదుట నిర్వహించిన సమ్మెలో వీఏఓల సంఘం మండల అధ్యక్షుడు గన్ను శోభ, మండల కార్యదర్శి భోజన్న, కోశాధికారి సునయన ఉన్నారు.

భైంసారూరల్: భైంసాలోని ఎంపీడీఓ కార్యాలయం ముందు సమ్మె చేస్తున్న వీవోఏలకు ఉమ్మడి జిల్లా జనసేన నాయకులు మహేశ్ మద్దతు తెలిపారు.

తానూరు: స్థానిక తహసీల్దార్ కార్యాలయం ఎదుట నిర్వహించిన దీక్షలో వీవోఏల సంఘం మండలాధ్యక్షుడు మోహన్, ఉపాధ్యక్షులు ముత్యం, కార్యదర్శి శివరాం, దిలీప్ తదితరులు పాల్గొన్నారు.

ముధోల్: ఎంపీడీవో కార్యాలయం ఎదుట చేపట్టిన సమ్మెలో వీవోఏలు సునంద, జ్యోతి, శ్రీలత, మమత తదితరులు పాల్గొన్నారు.



బాసరలో సమ్మె చేస్తున్న వీవోఏలు

దస్తురాబాద్: మండల కేంద్రంలో సమ్మె చేస్తున్న వీవోఏలకు సీఐటీయూ జిల్లా కార్యదర్శి బొమ్మెన సురేశ్ మద్దతు పలికారు. రమేశ్, మమత, కలిరాం, కిషన్, మల్లయ్య, శైలజ తదితరులు పాల్గొన్నారు.

కడెం: మండల కేంద్రంలో సమ్మెలో పాల్గొన్న వీవోఏలకు బొమ్మెన సురేశ్ మద్దతు పలికారు. లావణ్య, కవిత, రవి, తదితరులు ఉన్నారు.

ఖానాపూర్: పట్టణంలోని ఐకేపీ కార్యాలయం ఎదుట చేపట్టిన సమ్మెలో వీవోఏలు లావణ్య, గంగాధర్, అపర్ణ, గోవింద్ పాల్గొన్నారు. వీరికి సీఐటీయూ జిల్లా కార్యదర్శి సురేశ్ మద్దతు తెలిపారు.

మామడ: మండల కేంద్రంలో వీఓవోలు నిరవధిక సమ్మె చేపట్టారు. రజిత, శ్వేత, పోతన్న, భీమేశ్, ప్రేమ్‌సింగ్ పాల్గొనగా సీఐటీయూ జిల్లా కార్యదర్శి బొమ్మెన సురేశ్ మద్దతు తెలిపారు.

సంక్షిప్త వార్తలు

జాయింట్ సంతకం కోసం సభ్యుడి ఎన్నిక

లక్ష్మణచాంద: ఇటీవల మండలంలోని పార్‌పెల్లిలో ఉపసర్పంచ్ విద్యాసాగర్‌రెడ్డిని అవిశ్వాస తీర్మానంతో తొలగించిన విషయం తెలిసిందే. బుధవారం గ్రామ పంచాయతీలో నూతన జాయింట్ సంతకం కోసం మరో వార్డు సభ్యుడిని ఎన్నుకున్నట్లు ఎంపీవో నసీరుద్దీన్ తెలిపారు. ఉన్నతాధికారుల ఆదేశాల మేరకు అభివృద్ధి పనులకు ఆటంకం కలగకుండా వార్డుసభ్యులతో సమావేశం నిర్వహించగా ఏడో వార్డు సభ్యుడు కంకల్ల రవిని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. దీంతో ఆయనను శాలువాతో ఘనంగా సన్మానించారు. ఇందులో సర్పంచ్ రాజేందర్, పంచాయతీ కార్యదర్శి విక్రమ్‌రాజ్, తదితరులు పాల్గొన్నారు.

మంత్రిని కలిసిన వెల్మల్ గ్రామస్తులు

సోన్: తమ సంఘ భవనం నిర్మాణం కోసం నిధులు మంజూరు చేయాలని కోరుతూ మండలంలోని న్యూవెల్మల్ గ్రామ అంబేద్కర్ సంఘం సభ్యులు బుధవారం మంత్రి ఐకేరెడ్డిని తన నివాసంలో కలిశారు. స్పందించిన మంత్రి సంఘ భవన నిర్మాణానికి రూ.10లక్షలు మంజూరు చేస్తున్నట్లు పేర్కొన్నారు. దీంతో సంఘం సభ్యులు మంత్రికి కృతజ్ఞతలు తెలిపారు. శ్రీనివాస్, రవి, సాయికుమార్, భోజన్న తదితరులు పాల్గొన్నారు.

కేంద్ర పథకాలను ప్రజల్లోకి తీసుకెళ్లాలి

లక్ష్మణచాంద: కేంద్రంలోని బీజేపీ ప్రభుత్వం ప్రవేశపెట్టిన సంక్షేమ పథకాలను ప్రజలకు వివరించాలని ఆ పార్టీ మండలాధ్యక్షుడు గోవర్ధన్ అన్నారు. బుధవారం మండలంలోని కనకాపూర్‌లో పల్లెపల్లెకు ఓబీసీ– ఇంటింటికీ బీజేపీ కార్యక్రమంలో భాగంగా ఆయన పర్యటించారు. ఇంటింటికీ తిరిగి కేంద్ర ప్రభుత్వ పథకాలను ప్రజలకు వివరించారు. నాయకులు గంగాధర్, భరత్ నారాయణ, జనార్దన్, మనోహర్, భీమేశ్ పాల్గొన్నారు.

పశువైద్యాధికారిని నియమించాలి

మామడ: మండలంలోని పొన్కల్ పశువైద్యశాలలో రెగ్యులర్ పశువైద్యాధికారిని నియమించాలని బుధవారం గ్రామాభివృద్ధి కమిటీ సభ్యులు జిల్లా పశువైద్యాధికారి శంకర్‌కు వినతిపత్రం అందించారు. కార్యక్రమంలో ముత్యంరెడ్డి, నరేశ్, గంగయ్య, సంజీవ్‌రెడ్డి, గంగన్న తదితరులు ఉన్నారు.

కోనేరు నిర్మాణానికి చేయూత

కుంటాల: మండల ప్రజల ఇలవేల్పు శ్రీ గజ్జలమ్మ ఆలయ కోనేరు నిర్మాణానికి కుంటాలకే చెందిన అల్లల శారద–శ్రీనివాస్ దంపతులు ఆదిలాబాద్‌లోని దేవాదాయశాఖ అసిస్టెంట్ కమిషనర్ నవీన్‌కుమార్‌కు రూ.3లక్షలు అందించారు. ఆలయ కమిటీ సభ్యులు జుట్టు సుధాకర్, ఎల్లమ్మల శంకర్, ప్యాదారి భూమన్న తదితరులు పాల్గొన్నారు.

నీటి సమస్య పరిష్కరించండి

భైంసా: బాసర మండలకేంద్రంలో నీటి సమస్య పరిష్కరించాలని బీజేపీ నాయకులు కోరారు. ఈ మేరకు బుధవారం ఎంపీడీవో కార్యాలయంలో పంచాయతీ అధికారులకు వినతిపత్రం అందించారు. కార్యక్రమంలో బీజేవైఎం జిల్లా ప్రధాన కార్యదర్శి పుట్నల సాయినాథ్ పటేల్, బాసర మండల బీజేపీ అధ్యక్షులు బెజ్జంకి లస్మరెడ్డి, జిడ్డు సుభాశ్‌యాదవ్, జలేందర్, గంగాధర్ పాల్గొన్నారు.

రంజాన్ కానుకలు పంపిణీ

కుంటాల: ప్రభుత్వం అందించిన రంజాన్ కానుకలను మండల కేంద్రంలో బుధవారం నాయకులు ముస్లింలకు పంపిణీ చేశారు.సర్పంచ్ సమత, పీఏసీఎస్ చైర్మన్ సట్ల గజ్జారాం, దత్తాత్రి, వెంకటేశ్, రమేశ్, అనిల్‌కుమార్ తదితరులు పాల్గొన్నారు.

'ఉనికి కోసమే బీఆర్ఎస్ డ్రామాలు'

భైంసాటౌన్: కుంటాల జెడ్పీటీసీ గంగామణి బుచ్చన్నకు కాంగ్రెస్ పార్టీతో సంబంధం లేదని.. ఇప్పుడు వారిని బీఆర్ఎస్‌లో చేర్చుకోవడం హాస్యాస్పదంగా ఉందని కాంగ్రెస్ నియోజకవర్గ ఇన్‌చార్జి ఆనంద్‌రావుపటేల్ ఓ ప్రకటనలో పేర్కొన్నారు. బీఆర్ఎస్ ఉనికి కోసమే డ్రామాలాడుతుందని విమర్శించారు. బీఆర్ఎస్ నుంచి కాంగ్రెస్‌లోకి వలసలు పెరుగుతాయని జోస్యం చెప్పారు.

ఉపాధి కూలీలకు మజ్జిగ పంపిణీ

కడెం: మండలంలోని కన్నాపూర్ గ్రామంలో బుధవారం ఉపాధిహామీ కూలీలకు పెంబి జెడ్పీటీసీ భుక్య జానుబాయి మజ్జిగ ప్యాకెట్లు పంపిణీ చేశారు. పని ప్రదేశంలో సౌకర్యాలు లేక కూలీలు అస్వస్థతకు గురవుతున్నారని.. ప్రభుత్వం వసతులు కల్పించాలని కోరారు. రాజేందర్‌నాయక్, ముక్కెర గంగాధర్, తిరుమల్, శ్రీనివాస్, తదితరులు ఉన్నారు.

'అడెల్లి'లో పూజలు

సారంగపూర్: జిల్లాలో ప్రసిద్ధిగాంచిన శ్రీఅడెల్లి మహాపోచమ్మ అమ్మవారిని బుధవారం కాంగ్రెస్ నాయకులు పత్తిరెడ్డి రాజేశ్వర్‌రెడ్డి దర్శించుకొని మొక్కులు చెల్లించుకున్నారు. పూజల అనంతరం కార్యకర్తలతో కలిసి సమావేశమయ్యారు. దశరథ రాజేశ్వర్, భోజాగౌడ్ తదితరులు ఉన్నారు.

సన్మానం

ఖానాపూర్: రంజాన్ మాసంలో నిరంతరం బందోబస్తులో పాల్గొంటున్న ఎస్సై శంకర్ తోపాటు కానిస్టేబుల్ రాజలింగన్నను బుధవారం మదీనా మసీద్ కమిటీ ఆధ్వర్యంలో సన్మానించారు. చాంద్ పాషా, షబ్బీర్ పాషా, హబీబ్ ఖాన్, షాకీర్, సలీంఖాన్, అయాబ్, ఫహీం ఉన్నారు.